# దశ

నిజం.. నిర్భయంగా..


WWW. DASHANEWS .COM

సోమవారం 07 07 2025

సంపుటి 1 సంచిక 68

పేజీలు : 03

UDYAM / TS-09-0148996


## సిగాచీలో గల్లంతైన వారి సంగతేంటీ..



### కాలి బూడిద అయిపోయి ఉంటారన్న అనుమానాలు

**దశ, హైదరాబాద్**

హైదరాబాద్ శివారులోని పాశమైలారం లో జరిగిన సిగాచి పరిశ్రమ ప్రమాదంలో గల్లంతయిన వారి ఆచూకీపై స్పష్టత లేదు. వారు కాలి బూడిత అయిపోయి ఉంటారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చివరి నిమిషం వరికి మీ వాళ్ళ ఆచూకీ కోసం ప్రయత్నిస్తామని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ప్రభుత్వం తరపున మీకు అన్ని సహాయ సహకారాలు అందిస్తామని చెబుతున్నారు. కానీ గల్లంతయిన వారి పేర్లు అధికారికంగా ప్రకటించడానికి నిరాకరిస్తున్నారు. సిగాచీ కంపెనీ ప్రమాదంలో గల్లంతైన కార్మికుల విషయంలో సందిగ్ధత ఆ కుటుంబాలను వేదనకు గురి చేస్తోంది. 9 మంది కార్మికులు గల్లంతయినట్టుగా యాజమాన్యం, జిల్లా కలెక్టర్ ప్రకటించారు. ఐదు రోజులు గడుస్తున్నా మృతదేహాలు లభించకపోవడంతో పూర్తిగా దగ్ధమైపోయి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. శిథిలాల తొలగింపు ప్రక్రియ పూర్తి కావొస్తోంది. గల్లంతైన వారి సంఖ్య ఎక్కువగా ఉంటుందని సిఎస్ నేతృత్వంలోని కమిటీ గుర్తించినట్ చెబుతున్నారు. బాధిత కుటుంబాలతో సమావేశమైన సిఎస్ రామకృష్ణారావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తమ పరిస్థితి ఏంటని గలంతైన కార్మికుల కుటుంబ సభ్యులు నిలదీసినట్లుగా తెలుస్తోంది. చాలామంది కాలిపోయినట్టుగా గుర్తించాం, ఖచ్చితంగా అందరికీ న్యాయం చేస్తామంటూ హామీనిచ్చారు. సమావేశం నుంచి బయటకు వస్తున్న కలెక్టర్ కాళ్లపై పడ్డ బాధిత కుటుంబాలు.. కనీసం వారి వివరాలు అయినా ప్రకటించాలని కోరుతున్నారు. అయితే గల్లంతైన కార్మికులకు నష్టపరిహారంపై ఎలాంటి క్లారిటీ ని అధికారులు ఇవ్వలేదు. మృతదేహాలు

..మిగతా 2వ పేజీలో →

## హితిక్షది ప్రమాదమా.. హత్యా ..?



**దశ, జగిత్యాల:** కోరుట్ల పట్టణంలోని ఆదర్శనగర్‌లో దారుణం జరిగింది. శనివారం సాయంత్రం నుంచి ఐదు సంవత్సరాల చిన్నారి హితిక్ష కనిపించకుండా పోయింది. చుట్టుప్రక్కల ప్రాంతాల్లో తల్లిదండ్రులు, బంధువులు వెతికారు. కొంతసేపటికే అదే కాలనీలోనీ ఓ ఇంటి బాత్ రూంలో రక్తపు మడుగులో ఆ చిన్నారి పడి ఉంది. చిన్నారి చనిపోవడంతో కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. పాప గొంతు కోసి హత్య చేసినట్లు కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఘటన స్థలానికి చేరుకుని జగిత్యాల పోలీసులు విచారిస్తున్నారు. కాగా ఐదేళ్ల చిన్నారి హితిక్ష మృతిపై జగిత్యాల పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. చిన్నారిది హత్యనా లేదా ఏదైనా ప్రమాద ఘటననా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇంటి ఓనర్ ఫోన్, లొకేషన్‌ని పోలీసులు ట్రేస్ చేస్తున్నారు. చిన్నారి భయపడి బాత్ రూం లోపలికి వెళ్లే సమయంలో జారీ వాటర్ ట్యాప్‌పై పడిందా అనే కోణంలోనూ అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## రోల్ మోడల్ తెలంగాణ పథకాలు

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం వనంవారి కిష్టాపురంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న భట్టి

**దశ, ఖమ్మం :** తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు ఇతర రాష్ట్రాలు రోల్ మోడల్‌గా తీసుకుంటున్నాయని, ప్రజల అవసరాలను తీర్చడమే కాకుండా వారికి జవాబుదారీగా తమ ప్రభుత్వం ఉందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం వనంవారి కిష్టాపురంలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ వస్తే కరెంటు రాదని వివిధ పార్టీల నేతలు గతంలో అన్నారని గుర్తు చేశారు. కానీ రాష్ట్రంలో కోతలు లేకుండా నిరంతర విద్యుత్‌ను అందిస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ అంటేనే కరెంటు, కరెంటు అంటేనే కాంగ్రెస్ అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి పథకాలు లేవన్నారు. రూ.17, 500 కోట్లు వ్యవసాయ వినియోగం కోసం విద్యుత్ చెల్లిస్తున్నామని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల మీకు మిగిలే నగదుతో మీ పిల్లలను చదివించు కోవచ్చని మహిళలకు ఆయన తెలిపారు. ఆ నగదును ప్రభుత్వమే ఆర్టీసీకి చెల్లిస్తుందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు

..మిగతా 2వ పేజీలో →



## కారుకొండగుట్టలో అక్రమ మైనింగ్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం కావడంతో ప్రకృతి వనరులు పుష్కలంగా ఉన్నాయి. అయితే ఈ వనరులను కొందరు అడ్డంగా కొల్లగొడుతున్నారు. పునాదిరాయి గ్రావెల్ నుంచి ఎర్ర మట్టి ఇసుక ఏది వదలడం లేదు. దీంతో ప్రకృతి సంపద మాఫియాకు వరంగా మారడంతో పాటు సొమ్ము చేసుకుంటున్న పరిస్థితి నెలకొంది.

వివరాలు 2లో

## రైతు సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ ప్రభుత్వం నిర్లక్ష్యం



**దశ, హైదరాబాద్:** రైతు సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు భరోసా లేదు.. రైతు రుణమాఫీ లేదని మండిపడ్డారు. కనీసం అప్పు తెచ్చి వ్యవసాయం చేద్దామంటే ఆఖరికి ఎరువులకు కూడా కరువు వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా రైతు సమస్యలపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. రేవంత్ ప్రభుత్వం అడిగినట్లుగా రైతులు ఆధార్ కార్డులు ఇచ్చినా, వారికి కనీసం బస్తా ఎరువు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఎందుకుందని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 1.94 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల లోటు ఎందుకుందో రైతులకు రేవంత్ ప్రభుత్వం వివరించాలని కోరారు. రూ.266.50 ఉండాల్సిన బస్తా యూరియా ధర ఇప్పుడు రూ.325 ఎలా అయ్యిందో రైతులకే కాదు, రాష్ట్ర ప్రజలకు మొత్తం తెలియాలని నిలదీశారు. ఈ బ్లాక్ మార్కెట్ దందాను దగ్గరుండి నడిపిస్తోంది ఎవరని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ కృత్రిమ కొరత ఎవరివల్ల ఏర్పడుతుందో చెప్పాలని అన్నారు. ఆఖరికి ఎరువులను కూడా బుక్కేస్తున్న మెతన్నలు ఎవరో వెంటనే రేవంత్ ప్రభుత్వం విచారణ జరిపించాలని మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు.

## బయటపడిన రాగి పలకలు

### ...వేంగి చాళుక్యుల నాటివిగా గుర్తింపు



**దశ,కోదాడ:** సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో ఇటీవల బయటపడిన రాగి పలకలు వేంగి చాళుక్యుల నాటి భీమ1 కాలానికి చెందినవిగా పురావస్తుశాఖ అధికారులు గుర్తించారు. కోదాడ పట్టణం ఖబ్రస్థాన్‌లో ఏప్రిల్ 29న గుంతలు తవ్వుతుండగా మట్టికుండలో తొమ్మిది సెట్ల రాగి పలకలు లభించాయి. వీటిని రెవెన్యూ సిబ్బంది హైదరాబాద్‌లోని పురవాస్తుశాఖకు పంపారు. ఇటీవల వీటిని రసాయనాలతో శుద్ధిచేసి వెంగి చాళుక్య భీమ1 (క్రీ.పూ.888918) కాలంనాటివిగా పురావస్తుశాఖ గుర్తించినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. మూడు రాగి పలకలపై సంస్కృతంలో చాళుక్య భీమ1కు సంబంధించిన వివరాలున్నాయని పేర్కొన్నారు. అలాగే వరాహ, స్వస్తి త్రిభువనాంకుశతో కూడిన చిహ్నం ఉందని, రాగి పలకలపై ఉన్న సమాచారం చాళుక్యుల చరిత్రను తెలియజేస్తోందన్నారు. ఈ పలకలు సుమారు 50 కిలోల బరువు ఉన్నాయని, ప్రస్తుతం ఇవి తెలంగాణ వారసత్వశాఖ ఆధీనంలో ఉన్నాయని అధికారులు తెలిపారు.

## బిడిఎల్ కాలనీలో ఓపెన్ జిమ్

### ప్రారంభించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**దశ, హయత్ నగర్ :** కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే తమకు సమాచారం అందించాలని, కాలనీలో దీర్ఘకాలికంగా ఉన్నటువంటి వరద నీటి సమస్యను దాదాపు కోటి 50 లక్షల వ్యయంతో వరద నీటి కాలువను నిర్మించి కాలనీ వాసుల సమస్యలు పరిష్కరించడం జరిగిందని హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు . ఆదివారం హయత్ నగర్ డివిజన్లోని బి డి ఎల్ కాలనీలో దాదాపు 16 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణం, బహిరంగ ప్రదేశాల్లో పేద మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడం జరిగిందనన్నారు. రానున్న రోజుల్లో కూడా కాలనీలో ఉన్నటువంటి కమ్యూనిటీ హాల్ , బి టి రోడ్ల సమస్యలు కూడా వీలైనంత త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ గ్రామ పెద్దలు కళ్లెం శంకర్ రెడ్డి కాలనీ అధ్యక్షులు మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు : పొంగులేటి





**దశ భద్రాద్రి కొత్తగూడెం:** అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం కొత్తగూడెం క్లబ్ లో లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్, పాల్వంచ, చుంచుపల్లి మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను ఎస్ ఆర్ టి మాయాబజార్ నిర్వాసితులకు ఇండ్ల స్థలాల పట్టాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలిఏకాదశి రోజున ఆడబిడ్డలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు ఇవ్వడం శుభ పరిణామం అని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఈ విడతలో రాలేదు అని ఏ ఆడబిడ్డ నిరుత్సాహ పడుద్దని రాబోయే విడతల్లో మిగిలిన వారందరికీ ఇస్తామని చెప్పారు. గత ప్రభుత్వం మాదిరిగా ఊహాజనికమైన మాటలు ఈ ప్రభుత్వం చెప్పదన్నారు. ప్రజల దీవెనలతో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర పూర్తి చేసుకుందన్నారు. మొదటి విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 4.50లక్షల ఇల్లు ఇస్తున్నామని చెప్పారు. ఇందులో రెండున్నర లక్షల ఇండ్ల నిర్మాణం వడివడిగా జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో గుడి లేని గ్రామం ఉంటుందేమో కానీ ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామం ఉండదన్నారు. ప్రతీ సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు వారి వారి అకౌంట్లలో డబ్బులు జమ అవుతాయని తెలిపారు. ఎవరికి ఒక రూపాయి ఏ రూపంలోనూ ఆడబిడ్డలు ఇవ్వాల్సిన అవసరం లేదని చెప్పారు. మొత్తం ఐదు లక్షలు వారి వారి ఖాతాల్లోని జమ చేయడం జరుగుతుందని తెలిపారు.

మహిళలకు ఉచిత బస్సు, రూ.500కే వంట గ్యాస్ రేషన్ షాపుల ద్వారా ఉచితంగా సన్న బియ్యం రేషన్ కార్డుల పంపిణీ, రూ.10లక్షలకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పెంపు, అన్న మాట విధంగా రైతును రాజును చేయాలనే లక్ష్యంతో పది నెలల్లో రూ. 21వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని తెలిపారు. నాలుగు రోజుల క్రితం రైతు భరోసా పేరుతో టింగ్ టింగ్ అంటూ తొమ్మిది వేల కోట్ల రూపాయలు అర్హులైన ప్రతీ రైతు సోదరుడి ఖాతాలో వేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల, రైతుల సౌకర్యాలను ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రానికి తాకట్టు పెట్టిందన్నారు. ఆనాటి ప్రభుత్వం వారి సౌలభ్యం వారి ప్రయోజనాల కోసం పథకాలు ప్రవేశ పెట్టుకుందని విమర్శించారు. ఇందిరమ్మ ప్రభుత్వం మాత్రం ప్రజా శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ చేస్తుందన్నారు. ఇదిలా ఉండగా లక్ష్మీదేవిపల్లి మండలం సీతారాంపురం చింతపెంటిగూడెంలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణాలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

దశ
నిజం.. నిర్భయంగా..

02
సోమవారం
7-7-2025
WWW.DASHANEWS.COM


## చరిత్రలో ఈ రోజు



1900 : భారత స్వాతంత్ర్య సమరయోధుడు కళా వెంకటరావు జననం (మ.1959).
1908 : తెలుగులో తొలితరం రంగస్థల నటి, కథా రచయిత్రి కొమ్మూరి పద్మావతీదేవి జననం (మ.1970).
1914 : తెలుగు రంగస్థల, సినిమా నటుడు, రచయిత మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి జననం (మ.2009). (చిత్రంలో)
1930 : స్కాట్లాండ్ కు చెందిన వైద్యుడు, రచయిత సర్ ఆర్థర్ కోనన్ డోయల్ మరణం (జ.1859).
1981 : భారత్ కు చెందిన ప్రముఖ క్రికెట్ క్రీడాకారుడు మహేంద్రసింగ్ ధోని జననం.
1985 : బోరిస్ బెకర్ అతి చిన్న వయసులో తన 17వ ఏట వింబుల్డన్ (టెన్నిసు ) లో గెలిచాడు.

## ఇదేమి దౌర్భాగ్యం

ఇదేమి దౌర్భాగ్యం
తల్లిదండ్రుల యెడల
పిల్లల దౌర్జన్యం,లేని మమకారం

ఆస్తిని కూడబెట్టి
అందరికి సమానంగా పంచి
ఆడపిల్లలకు పెళ్లిచేసి,
అత్తారింటికి పంపి

వృద్దాప్యములో
ఆసరాగా ఉంటారని,
ఆదుకుంటారని,అన్ని వారికే
రాసిస్తే
మరిచిపోయి మర్లపడుదు

కర్తవ్యం మరిచి
తిండి పెట్టనివారు కొందరు
తిట్ల దండకం ఇంకొందరు
ప్రేమ చూపరు, ఆప్యాత పంచరు

ఒక్కడే కొడుకుంటే ఒక గోల
ఎక్కువుంటే ఎవరు
పట్టించుకోరు
పోటీలతో పొమ్మంటారు
చీదరించుకుంటారు

చదువుకున్నోరు, రానివారు
డబ్బున్నోడు, లేనోడు
అందరిలో కొందరిది ఇదేతంతు
చెప్పుకోలేని ఆవేదన

తప్పు ఎవ్వరిది, ఏది కారణం
చదువుతో పాటు సంస్కారం
నేర్పాలి, చట్టాలను చెప్పాలి,
కఠినమైన శిక్షలు
అమలుచేయాలి

కొడుకులే కాదు కోడళ్ళు
బిడ్డలేకాదు అల్లుళ్ళు
ఆలోచించాలి, ముందర మనకు
ఇదేగతి అనుకోవాలి.

రచన:
కడెం. ధనంజయ, చిత్తలూర్

# కారుకొండగుట్టలో అక్రమ మైనింగ్ ఆపరేషన్!

- జోరుగా పునాది గ్రావెల్ ఎర్రమట్టి తరలింపు
- నెంబర్లు లేని టాక్టర్ ట్రక్కులతో తోలకాలు
- గుట్ట సంపదను దోచుకుంటున్న వైనం
- ట్రాక్టర్ గ్రావెల్ 3 నుంచి 5 వేల ధర
- జెసిబితో తవ్వకాలతో గుట్ట గుల్ల
- పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు



**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం కావడంతో ప్రకృతి వనరులు పుష్కలంగా ఉన్నాయి. అయితే ఈ వనరులను కొందరు అడ్డంగా కొల్లగొడుతున్నారు. పునాదిరాయి గ్రావెల్ నుంచి ఎర్ర మట్టి ఇసుక ఏది వదలడం లేదు. దీంతో ప్రకృతి సంపద మాఫియాకు వరంగా మారడంతో పాటు సొమ్ము చేసుకుంటున్న పరిస్థితి నెలకొంది. భూగర్భజలాల సంరక్షణకు వాల్టా చట్టాలు లాంటి ఉన్నప్పటికీ దానిని అమలు చేయడం లేదని ఆరోపణలు ఉన్నాయి. కారణంగా అక్రమార్కులు అంతా మా ఇష్టం అన్న చందంగా యథేచ్ఛగా తవ్వకాలు చేపడుతూ వనరులను కొల్లగొడుతూ సొమ్ము చేసుకుంటున్నట్లుగా విమర్శలు వెలువెత్తుతున్నాయి.

లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలో ఉన్న కారుకొండ గుట్ట సంపద కొందరికి కాసుల వర్షం కురిపిస్తుంది. గుట్టలో ఉన్న సంపదను దారుణంగా దోచుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. జెసిబి యంత్రం పెట్టి ఇష్టారాజ్యంగా తవ్వకాలు జరిపి ఎర్ర మట్టితో పాటు పునాదిరాయికి సంబంధించిన గ్రావెల్లో ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. సంపదను బట్టి ఒక్కో ట్రాక్టర్ లోడుకు 3 వేల నుంచి 5 వేల వరకు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. గుట్ట వెనకాల నుంచి కొద్దికొద్దిగా తవ్వకాలు జరపడంతో సంపద దశలవారీగా కరిగిపోతుంది. ఉదయం నుంచి మొదలుపెట్టిన తవ్వకాలు సాయంత్రం వరకు జరుగుతుండడం వల్ల గుట్ట ప్రాంతంలో పెద్ద పెద్ద గుంటలు ఏర్పడ్డాయి. ఈ గుంటలు ప్రమాదాలకు సైతం నిలిచాయి. ఇక్కడ జరిపిన తవ్వకాలతో బయటపడ్డ ఎర్ర మట్టి సంపదను హేమచంద్రపురం సమీపంలో ఉన్న వెంచర్లలో లోడింగ్ చేయడం విమర్శలకు తావిస్తుంది. దొడ్డిదారిన పట్టపగలే ప్రకృతి మనవరులు పోతున్నప్పటికీ పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.

### నెంబర్లు లేని ట్రాక్టర్లతో తరలింపు

కారుకొండ పచ్చని గుట్ట సంపద మాఫియా చేతుల్లో చేరుతుంది. పుణ్యానికి సంపదను దోచుకోవడంతో పాటుగా సొమ్ము చేసుకోవాలనే తపనతో కనీసం మాఫియా మనుషులు మనకేంది అడ్డన్నట్టు వ్యవహరించడం విచారకరం. గుట్ట కేంద్రంగా నెంబర్లు లేని టాక్టర్ల ట్రక్కులతో ఇసుకను గ్రావెల్లో తరలించడం తీరు పలు విమర్శలకు దారి తీస్తుంది. రవాణా సమయంలో ట్రక్కుల ద్వారా ప్రమాదాలు జరిగితే ఎవరు గుర్తించకుండా మాఫియా ముందు చూపుగా వ్యవహరించడం గమనార్హం. ప్రతిరోజు నెంబర్ లేని వాహనాలతో 20 నుంచి 30 ట్రిపుల్ వరకు గ్రావెల్ తరలించిపోతున్నట్లుగా కొంతమంది స్థానికులు బహిరంగంగా పేర్కొనడం విశేషం.

### కారుకొండ గుట్ట సంపదను కాపాడాలి

కారుకొండ గుట్ట సంపదను కొందరు అక్రమార్కులు దోచుకుంటున్నారని ఆదివాసి హక్కుల పోరాట సమితి(తుడుం దెబ్బ)జిల్లా అధ్యక్షులు సనప కోటేశ్వరరావు ఆరోపించారు. గుట్టలో పెద్దపెద్ద యంత్రాల పెట్టి తవ్వకాలు జరిపి పునాదిరాయి గ్రావెల్స్ మట్టిని ట్రాక్టర్ల ద్వారా తోలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. నెంబర్లు లేని ట్రాక్టర్లతో దొడ్డి దారిలో గ్రావెల్ తరలించకపోవడం సహించరానిదన్నారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని పేర్కొన్నారు.

## ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి



**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** భారత రాజకీయ చరిత్రలో ప్రముఖుల్లో ఒక్కరైన డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి కార్యక్రమాన్ని లక్ష్మీదేవిపల్లి మండలం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ శ్యాం ప్రసాద్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. భారతదేశానికి స్వతంత్రం వచ్చిన అనంతరం అప్పటి ప్రధాని నెహ్రూ కాశ్మీర్ కు ప్రత్యేక హోదా ఇవ్వడాన్ని శ్యాం ప్రసాద్ ముఖర్జీ తీవ్రంగా వ్యతిరేకించారని గుర్తు చేశారు. స్వయం ప్రతిపత్తికి వ్యతిరేకంగా పాదయాత్ర నిర్వహించిన సమయంలో ఆయనను అరెస్టు చేసి జైల్లో తుది శ్వాస విడిచేలా చేశారని దుయ్యబట్టారు. ఇది కాంగ్రెస్ పార్టీ కుట్రని ఆరోపించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రెడ్డెం నవీన్ కుమార్, ధనలక్ష్మి, రమాదేవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణపతి తొలి కర్ర పూజ

- పాల్గొన్న కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి

**దశ, ఎల్బీనగర్:** రానున్న వినాయక చవితి సందర్భంగా సరూర్ నగర్ పరిధిలోని శ్రీ భవాని శంకర్ ఆలయం, పోచమ్మ ఆలయం వద్ద నిర్మించనున్న 25 అడుగుల మట్టి మహాగణపతి విగ్రహ ఏర్పాటుకు సంబంధించి శ్రీవిఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం "మొదటి కర్ర పూజ" నిర్వహించారు. గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి పూజా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. వినాయక చవితి ఆధ్యాత్మికతకు, ఐక్యతకు ప్రతీక అన్నారు. మట్టి విగ్రహాల ద్వారా ప్రకృతి పరిరక్షణకు మనం తీసుకుంటున్న ప్రతిజ్ఞ ప్రశంసనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చిలకూరి రామ్ రెడ్డి, నాయకులు శ్రవణ్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, రత్నం, సిరి రెడ్డి, నర్సింగ్, అశోక్, జనార్దన్ రెడ్డి, సాయి, గిరీష్, రాదేశ్యం, టీంకు, సతీష్, సంతు నాయక్, ఆనంద్, రామ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్లో ప్రజావాణి

**దశ భద్రాద్రి కొత్తగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# బీసీలు రాజ్యాధికారం సాధించాలి

- వ్యవస్థాపక అధ్యక్షుడు కటకం నర్సింగ్ రావు




**దశ, ఎల్బీనగర్ :** తెలంగాణలో బీసీ వర్గాలు ఐక్యంగా ఉద్యమిస్తూ రాజ్యాధికారం సాధించాలని మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కటకం నర్సింగ్ రావు పిలుపునిచ్చారు. మన ఆలోచన సాధన సమితి (మాస్) ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా 37 నియోజకవర్గాల నుంచి 135 గ్రామాలకు చెందిన 540 మంది బీసీ కార్యనిర్వాహకుల చైతన్య సదస్సును ఆదివారం నాగోల్ లోని మన ఆలోచన సాధన సమితి (మాస్) ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా 'మాస్' గ్రామబాట కార్యక్రమ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కటకం నర్సింగ్ రావు మాట్లాడుతూ... మన ఆలోచన సాధన సమితి లక్ష్యాలను, కార్యాచరణ వివరించారు. తెలంగాణలో అగ్రకుల పార్టీలకు బీసీలంటే చిన్నచూపు అని, అన్ని రంగాల్లో బీసీలను అణిచివేస్తున్నారని విమర్శించారు. తెలంగాణా రాష్ట్రంలో బీసీలను మన ఆలోచన సాధన సమితి (మాస్) రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా, చైతన్యం పరుస్తూ రాజ్యాధికారం దిశగా తీసుకొని వెళుతుందని తెలిపారు. రాష్ట్రంలోని 130 పైగా ఉన్న బీసీ కులాల నాయకులు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి, విజయం సాధించాలని పిలుపునిచ్చారు. బీసీలు రాజ్యాధికారం సాధించినప్పుడు అక్రమంగా తీసుకువచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ను ఎత్తివేస్తామని తెలిపారు. కార్యక్రమంలో గౌరవ అతిథులుగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీ రామ్ షెపర్డ్, స్టేట్ ఆడిట్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ నూతనకంటి వెంకటేశ్వర్లు, ఫార్మాస్యూటికల్ పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, వ్యవస్థాపక సభ్యులు గడ్డం నర్సింహా గౌడ్, దొంత ఆనందం, పూస నర్సింహ, నాయకులు నేరెళ్ళ దేవేందర్, తడక యాదగిరి, గుండ్ల ఆంజనేయులు గౌడ్, కోరంగి దుర్గారాణి, విద్యాసాగర్ ముదిరాజ్, పంతంగి విఠలయ్య గౌడ్, బీసీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సీ హాస్టల్స్‌లో ఈ విద్యా సంవత్సరానికి ప్రవేశాలు ప్రారంభం

- సహాయ సాంఘిక సంక్షేమ అధికారి ఎం. విజయ్ పాల్ రెడ్డి



**దశ, హుజురాబాద్:** హుజురాబాద్ డివిజన్‌లోని ఎస్సీ వసతి గృహాల్లో 2025 26 విద్యా సంవత్సరానికిగాను ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సహాయ సాంఘిక సంక్షేమ అధికారి ఎం. విజయ్ పాల్ రెడ్డి వెల్లడించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు చెందిన ఎస్సీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ హాస్టళ్ళలో ఉచిత విద్య, భోజన వసతితో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని స్పష్టం చేశారు.అందుబాటులో ఉన్న ఖాళీలు: ప్రీమెట్రిక్ హాస్టల్స్ (3వ తరగతి నుండి 10వ తరగతి వరకు): హుజురాబాద్: బాలురు 71, బాలికలు 78, జమ్మికుంట: బాలురు 35, బాలికలు 82 వావిలాల: బాలురు 88,వీణవంక: బాలురు 70, రేకొండ: బాలురు 77, చిగురుమామిడి: బాలురు 81, నుస్తులాపూర్: బాలురు 72, ఇందుర్తి: బాలురు 78, తిమ్మాపూర్: బాలికలు 215,పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ (కాలేజీ విద్యార్థులు ): హుజురాబాద్: బాలురు 170,జమ్మికుంట: బాలికలు 130,

### దరఖాస్తు విధానం

దరఖాస్తు చేసుకునే విద్యార్థులు 4 ఫోటోలు, ఆదాయ ధృవీకరణ పత్రం, బోనఫైడ్ (ఒరిజినల్), ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, రేషన్ కార్డు జిరాక్స్, బ్యాంకు అకౌంట్ జిరాక్స్ సమర్పించాలి. మరిన్ని వివరాల కోసం హుజురాబాద్ డివిజన్ సహాయ సాంఘిక సంక్షేమ అధికారి ఎం. విజయ్ పాల్ రెడ్డిని 9399957766 నంబర్‌లో సంప్రదించవచ్చు.

## సిగాచీలో గల్లంతైన వారి సంగతేంటీ..

మొదటి పేజీ తరువాయి..

లభ్యం కాకపోతే నష్ట పరిహారం ఇచ్చే అవకాశం లేనట్లేనని చెబుతున్నారు. లాకర్ రూంలో లభించిన సెల్ ఫోన్లు కాంట్రాక్టు కార్మికులవేనన్న అనుమానం వ్యక్తమవుతోంది. వారంతాత ిప్పుడు కనిపించడం లేదు. కాంట్రాక్టు కార్మికులపై ఎలాంటి ప్రకటనా చేయని యాజమాన్యం తీరుపై ఆగ్రహం వ్యక్తం అవుతోంది. గల్లంతైన కార్మికుల విషయంలో ప్రభుత్వం గట్టి నిర్ణయం తీసుకోవాలన్న విజ్ఞప్తులు వినిపిస్తున్నాయి. సిగాచి పరిశ్రమలో మృతి చెందిన వారికి కోటి పరిహారాన్ని కంపెనీ ప్రకటించింది. ఇవి అందాలంటే.. ఆయా కుటుంబాలకు ఖచ్చితంగా ప్రమాదంలో చనిపోయారన్న డెత్ సర్టిఫికెట్ ఉండాలి. కానీ పూర్తి స్థాయిలో కాలిపోయి.. ఆనవాళ్లు కూడా లభించని వారి కుటుంబాలకు అటు మనుషులు.. ఇటు పరిహారం కూడా లభించే అవకాశం లేకపోవడం ఇబ్బందికరంగా మారింది. వారంతా ఆవేదనకు గురవుతున్నారు. వీరి సమస్యకు పరిష్కారం చూపాలని పలువురు కోరుతున్నారు. సిగాచి పరిశ్రమ ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వం నిపుణుల కమిటీ ఏర్పాటు చేసింది. ఛైర్మన్ గా డాక్టర్ బి. వెంకటేశ్వరరావు ఉంటారు. డా.టి. ప్రతాప్ కుమార్, డా. సూర్య నారాయణ, డా.సంతోష్ గుగే సభ్యులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దుర్ఘటనపై విచారణ చేసి బాధితులతో మాట్లాడి నెల రోజుల్లో నివేదిక సమర్పించాలని ఈ కమిటీని ప్రభుత్వం ఆదేశించింది. ఇప్పటికే ఈ కమిటీ ప్రమాద స్థలాన్ని పరిశఈలించింది. సిగాచి పరిశ్రమలో ప్రమాదంపై దర్యాప్తునకు నియమించిన కమిటీకి ఛైర్మన్‌గా ఉన్న డాక్టర్ బి. వెంకటేశ్వరరావు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) ఎమెరిటస్ శాస్త్రవేత్తగా ఉన్నారు. సభ్యుడిగా ఉన్న టి. ప్రతాప్ కుమార్ ఐఐసీటీ చీఫ్ సైంటిస్ట్, సూర్యనారాయణ మాత్రం చెన్నైలోని సెంట్రల్ లెదర్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్‌లో శాస్త్రవేత్తగా పని చేసి రిటైర్ అయ్యారు. సంతోష్ గుగే పుణెలోని నేషనల్ కెమికల్ ల్యాబొరేటరీ భద్రతా అధికారి ఉన్నారు.

## రోల్ మోడల్ తెలంగాణ పథకాలు

మొదటి పేజీ తరువాయి..

ఇతర రాష్ట్రాలు రోల్ మోడల్‌గా తీసుకుంటున్నాయని వివరించారు. ఇందిరమ్మ ఇంటికి రూ. 5 లక్షల ఇస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఇళ్ళు ఇస్తామన్న మాట నిలబెట్టుకున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల యాభై వేల ఇళ్లు ఇస్తున్నామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూం ఇళ్లు ఏ ఒక్క ఊర్లో ఇవ్వలేదని విమర్శించారు. నాలుగు నెలలు పాదయాత్ర చేసి ప్రజల సమస్యలను తెలుసుకున్నానని మల్లు భట్టివిక్రమార్క చెప్పారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండలనేదే తమ లక్ష్యమన్నారు. ఏకాదశి రోజున పేద వారికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేస్తున్నామని తెలిపారు.

మీ ఓటు వృధా కానివ్వనని గతంలో తాను మాటిచ్చానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆర్థిక మంత్రిగా ఉండి.. ప్రతి రూపాయి పోగేసి పేదలకు ఎలా పంచాలని ఆలోచన చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో కోటి 12 లక్షల కుటుంబాలు ఉంటే.. రేషన్ కార్డులున్న 95 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం ఇస్తున్నామని గుర్తు చేశారు. రూ.13,500 కోట్లు సన్న బియ్యం కోసం కేటాయించామని చెప్పారు.

ఆరోగ్య శ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామని వివరించారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ధనిక రాష్ట్రంలో ఇప్పుడు తాము అమలు చేస్తున్న పథకాలు ఎందుకు అమలు చేయ లేదని ఆ పార్టీ నేతలను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. గ్రామంలో ప్రతి నిరుపేద కుటుంబానికి ఇల్లు ఉండాలన్నదే తమ లక్ష్యమన్నారు.



మెదక్ ఎంపీ రఘునందన్ రావు కాలుకు శస్త్ర చికిత్స కావడంతో బిజెపి నాయకులు ఆదివారం ఆయన నివాసంలో కలిసి పరామర్శించారు. ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి , తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి కడియం రామచంద్రయ్య ,బీజేపీ నాయకులు కిరణ్ కుమార్ గౌడ్, కడియం కళ్యాణ్, పాపయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు. - (దశ, హైదరాబాద్)

దశ
నిజం.. నిర్భయంగా..





# మొహర్రం అశూరా వేడుకలో ఆర్ వి కర్ణన్

**దశ, హైదరాబాద్:** మొహర్రం పండుగ సందర్భంగా జి హెచ్ ఎం సి కమిషనర్ ఆర్ వి కర్ణన్ బి బి కా ఆలం వద్ద మొర్రారం ముగింపు (ఆశురా) వేడుకల సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించి నగర ప్రజలు సుఖ సంతోషంగా ఉండాలని కోరుతూభక్తి శ్రద్ధల తో అలమా కు జట్టీ నీ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ ఆర్ వి కర్ణన్ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా సామరస్యానికి ప్రతీక నిలిచిన మొహర్రం పండుగ నేపథ్యంలో ఆశురా ఊరేగింపులో పాల్గొనడం సంతోషం వ్యక్తం చేశారు. గంగా జమునా తెహసిబ్ గా తెలంగాణా నిలుస్తుందన్నారు. మొహర్రం బోనాల పండుగల నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని అవసరమైన ఏర్పాట్లను చేసినట్లు పేర్కొన్నారు. పండుగ ఊరేగింపు జరిగే ప్రాంతాల్లో ప్రజలు గుమిగూడె ప్రదేశాల్లో పరిశుభ్రత తో పాటు పారిశుద్ధ్య చర్యలు ముమ్మరంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు ముఖ్యంగా భక్తులు కూడా పరిశుభ్రత పాటించాలని కోరారు.



# క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సబిత

**దశ, మీర్ పేట్ :** మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న పెద్ద చెరువు సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న క్రీడా ప్రాంగణాన్ని మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి ఆదివారం స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ ప్రాంగణంలో వాలీబాల్ కోర్టు, క్రికెట్ మైదానం, వాకింగ్ ట్రాక్ వంటి వసతులు నిర్మాణంలో ఉన్న నేపథ్యంలో, అభివృద్ధి పనులను స్వయంగా సమీక్షించారు. అక్కడే ఉన్న క్రీడాకారులతో ముచ్చటిస్తూ, వారు ఎదుర్కొంటున్న అవసరాలు, సౌకర్యాలపై వివరంగా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్, సిద్దాల బీరప్ప, మేకల రవీందర్ రెడ్డి, నర్సిరెడ్డి, ప్రవీణ్, రజాక్, పంతంగి మాధవి, అధికారి వేణుగోపాల్ ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# నేడు వనమహోత్సవానికి సీఎం రేవంత్ రాక

**దశ, రాజేంద్రనగర్:** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో సోమవారం ఉదయం వనమహోత్సవం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు తెలంగాణ కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్, మైలర్దేవ్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధనుంజయ్, శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ స్థలాన్ని పరిశీలించారు . పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు ఈ వనమహోత్సవాన్ని ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్వహిస్తోంది. కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని నాయకులు కోరుతున్నారు.

# లేబర్ కోడ్ విధానాన్ని రద్దు చేయాలి: జాన్ వెస్లీ

**దశ, ఎల్బీనగర్:** కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. ఎల్బీనగర్ సర్కిల్ హస్తినాపురం డివిజన్ నందనవనంలో జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా జీహెచ్ఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రమోహన్, నర్సిరెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోలను కాపీలను తగలబెట్టారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్ ను వెంటనే రద్దు చేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన 10 గంటల పని దినాలను జీవోలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం




రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.చంద్రమోహన్, జిల్లా కమిటీ సభ్యుడు నర్సిరెడ్డి, ఆర్టీసీ యూనియన్ రాష్ట్ర నాయకులు రవీంద్రారెడ్డి, నందనవనం శాఖ కార్యదర్శి మంతాని యాదయ్య, నాయకులు దండు రాధ, గడ్డం రవీందర్, కుమార్, ఎల్ఐసీ లక్ష్మయ్య, గంధం మనోహర్, రాధమ్మ, అంజమ్మ, లక్ష్మీదేవి, లక్ష్మణ్, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చెట్లతోనే స్వచ్ఛమైన ఆక్సిజన్: సీఎండీ బలరాం

**దశ భద్రాద్రి కొత్తగూడెం :** ప్రతి అడుగు పచ్చదనం నినాదంతో ముందుకు పోవాలని చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రామగుండం 1 ఏరియాలో సింగరేణి సిఎండి ఎన్.బలరామ్ పార చేత పట్టుకొని స్వయంగా 500 మొక్కలు నాటి అందరికీ స్ఫూర్తిగా నిలిచారు. తెలంగాణ ట్రీ మ్యాన్ గా పేరు తెచ్చుకున్న ఎన్.బలరామ్ 2019 నుండి ఇప్పటి వరకు ఆయన సింగరేణి వ్యాప్తంగా 52 ప్రదేశాలలో స్వయంగా 19,570 మొక్కలను నాటగా అవి నేడు వనాలుగా పెరుగుతున్నాయి. రామగుండం ప్రాంతంలో చైర్మన్ బలరాంతో పాటు ఏరియా



జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ ఇతర అధికారులు కార్మికులు కార్మిక సంఘాల నాయకులు కూడా పాల్గొని మరో 500 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఇప్పటికే 14 వేల హెక్టార్లలో ఏడు కోట్లకు పైగా మొక్కలను నాటిందని అవి నేడు పెద్ద వనాలుగా పెరుగుతున్నాయి అన్నారు. కాబట్టి సింగరేణి ప్రాంతాలు ఇతర ప్రాంతాల కన్నా తక్కువ ఉష్ణోగ్రతలు కలిగి ఉంటున్నాయని ఇది కేవలం మొక్కలు నాటడం వలన మాత్రమే సాధ్యపడిందన్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ ఈ ఏడాది 45 లక్షల మొక్కలను నాటాలని లక్ష్యంగా పెట్టుకుందని ఇప్పటికే సుమారు ఐదు లక్షల మొక్కలు నాటడం జరిగిందన్నారు. అన్ని ఏరియాల్లో మొక్కలు నాటి కార్యక్రమాన్ని ఉధృతంగా చేపట్టాలని ఆయన కోరారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

### అబ్దుల్లాపూర్ మెట్ పరిధిలో ఘటన

**దశ, అబ్దుల్లాపూర్ మెట్ :** రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అబ్దుల్లాపూర్ మెట్ మండలం ఇనాం గూడా గ్రామం యశోద నగర్ చెందిన కుంచపు శ్రీనివాస్ (48) అతని భార్య(39) కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తారు. ఇనాంగూడా హెచ్‌పీ పెట్రోల్ బంక్ వద్ద హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారి దాటుతుండగా.. గుర్తు తెలియని కంటైనర్ లారీ కుంచపు శ్రీనివాస్ ఢీ కొట్టింది. దీంతో శ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెందిగా..భార్య కుంచపు లక్ష్మీకి తీవ్రగాయాలు కావడంతో మండల కేంద్రంలోని మనోజ్ఞ దవాఖానకు తరలించారు. ఈ ఘటనకు సంబంధించి దర్యాప్తు చేస్తున్నామని అబ్దుల్లాపూర్‌మెట్ ఇన్ స్పెక్టర్అ శోక్‌రెడ్డి తెలిపారు.

## షాద్నగర్ శివారులో..

**దశ, షాద్ నగర్ :** షాద్నగర్ శివారులోని కొత్తపేట రహదారిలో ఆదివారం విషాదకర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రాఘవేంద్ర ఐటీఐ కాలేజ్ సమీపంలో ఈ ఘటన జరిగింది. ఓ ద్విచక్ర వాహనంపై వచ్చిన యువకుడు అదుపు తప్పి ఎదురుగా వెళ్తున్న కారును ఓవర్‌టేక్ చేసే ప్రయత్నంలో డీసెం టైర్ల కింద పడినట్టు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో యువకుడు తల భాగానికి తీవ్ర గాయాలవడంతోఅక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

## నేడు రైతు రిజిస్ట్రీలో నమోదు

**దశ, అబ్దుల్లాపూర్ మెట్ :** భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు రిజిస్ట్రీ కోసం అబ్దుల్లాపూర్ మెట్ రైతు వేదిక బద్ద నమోదు చేయబడును అని వ్యవసాయ అధికారులు తెలిపారు. సోమవారం రైతుసోదరులు అందరు ఉదయం 10.00 గంటలకు రైతులు నమోదు చేయించుకోగలరని అన్నారు. రైతు రిజిస్ట్రేషన్ కు కావలసినవి 1.ఆధార్ కార్డు 2. ఆధార్ కి లింక్ ఉన్న ఫోన్ తీసుకొని రావాలన్నారు.



మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కొత్తగూడెం క్లబ్ లో ఆదివారం జరిగిన ఒక అధికారిక కార్యక్రమంలో పాల్గొనగా ఆయనను ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, గిడ్ల పరంజ్యోతి రావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. **దశ, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి**

# తీరిన 20 ఏండ్ల ఇక్కట్లు

## సీసీ రోడ్డు నిరర్మాణంతో - వివేకానంద నగర్ కాలనీవాసుల హర్షా తిరేకాలు

## కార్పొరేటర్ 'కొప్పుల'కు కృతజ్ఞత సభ

**దశ, ఎల్బీనగర్ :** మన్సూరాబాద్ డివిజన్ వివేకానంద నగర్ కాలనీలో రోడ్ నెంబర్ 2 లో రూ, 47.50 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును ఆదివారం స్థానికులతో కలిసి కార్పొరేటర్ కొప్పుల నర్సింహరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్ల తరబడి ఉన్న గణేష్ నగర్ లోని వర్షపునీటి సమస్య, మల్లికార్జున్ నగర్ కమాన్ సీసీ రోడ్ సమస్య, సహారా స్టేట్స్ లోని బీటీ రోడ్ల సమస్య, వివేకానంద నగర్ సీసీ రోడ్డు సమస్యలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని పరిష్కరించానన్నారు. వివేకానంద నగర్ లో సీసీ రోడ్డు వేయడానికి ఎన్నో ఇబ్బందులు వచ్చాయని, కోర్టులో కేసులు, ఫ్లాట్స్ ఓవర్ లాపింగ్ తదితర సమస్యలను అధిగమించి జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ప్రత్యేక చొరవతో సీసీ రోడ్డు నిర్మించామని తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణంతో స్థానికులకు దాదాపు 20 ఏండ్లుగా పడుతున్న ఇక్కట్లు తీరినట్లు పేర్కొన్నారు.




రోడ్డు పనులు పూర్తి కావడంతో తులిప్ రాప్ల అసోసియేషన్, మహాలక్ష్మి టవర్స్, జననీ ఎన్ క్లేవ్ అసోసియేషన్, వైభా నెస్ట్ అసోసియేషన్, స్మరణ్ సరోవర్ అసోసియేషన్ అపార్ట్ మెంట్ వాసులు ఆదివారం కృతజ్ఞత సభ నిర్వహించి, ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సత్యపాల్ రెడ్డి, పుష్పలత, సైది రెడ్డి, అశోక్, పవన్, సురేందర్ రెడ్డి, వెంకటేష్, సయ్యద్ జానీ, శ్రీరామ్ రెడ్డి, ప్రభాకర్, మధుసూదన్ రెడ్డి, చంద్రారెడ్డి, సురేందర్ రెడ్డి మరియు బిజెపి నాయకులు హరీష్ రెడ్డి, నాంపల్లి రామేశ్వర్, మొరిశెట్టి సంతోష్, దామోదర్ గౌడ్, శ్రీధర్ గౌడ్, మంగారెడ్డి, మట్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశ్లేషణ

# నక్సల్స్ రహిత భారతం సాధ్యమేనా?

రానున్న 2026 మార్చి ఆఖరినాటికి దేశంలో మావోయిస్టుల ఉనికి అనేది లేకుండా చేయటమే కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించినట్లు కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్ షా తెగేసి మరీ చెప్పటం పరిశీలిస్తే ఆ నిర్ణయం తిరుగులేనట్లు తేలిపోయిందని చెప్పక తప్పదు. ఈ మేరకు వర్షాకాలంలోనూ నక్సల్ అణచివేత కూంబింగ్ చర్యలు కొనసాగుతాయ ని ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లో పర్యటించిన మంత్రి అమిత్ షా పేర్కొన్నారు కూడా.కేంద్ర ప్రభుత్వం నక్సల్స్ ఉనికిని పూర్తి గా నిర్మూలించి వచ్చే 2026 మార్చి నాటి కి భారత్‌దేశాన్ని నక్సల్ రహిత భారత్‌గా తీర్చిదిద్దేందుకు ఆపరేషన్ కగార్‌ని ఆఖరి పోరాటంగా రంగంలోకి దించింది. అన్ని విధాల ఆయుధాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, డ్రోన్లు, హెలికాప్టర్లు భారీగా సరఫరా చేసి భారీ సంఖ్యలో వివిధ రక్షణ బలగాలకు చెందిన ఆరితేరిన బృందాలను కేటాయించారు.మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాలైన తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, మహారాష్ట్ర రాష్ట్రాల్లోని అరణ్యప్రాంతాల్లోని గుట్టలపైన దాడులు, సర్చ్ ఆపరేషన్‌లు ముమ్మరం చేయటంతో మావోయిస్టులు గుక్క తిప్పుకోలేక పోతున్నట్లు సమాచారం. ఇప్పటికే కొందరు లొంగి పోతామని వస్తున్న వార్తలు కూడా విదితమే.ఈ ఏరివేతలో భాగంగా గత నెల 26న ఉదయం ఛత్తీస్‌గఢ్‌లో నారాయణ్‌పూర్ జిల్లాలో భ ద్రతా సిబ్బందితో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మహిళా నక్సలైట్లు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మావోయిస్టు ల మాడ్ డివిజన్‌కు చెందిన పెద్ద క్యాడర్ ఉనికి గురించి పోలీసులకు సమాచారం అందడంతో అభుజ్మాడ్ ప్రాంతంలో ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు బస్తర్ రేంజి ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ పి.సుందర్‌రాజ్ వెల్లడించటం పరిశీలిస్తే నక్సల్ అణచివేతపై కేంద్ర ప్రభుత్వ కఠిన వైఖరి అర్థమవుతున్నది.మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో వారిని ఏరి వేసేందుకు జనవరి 2024 నుంచి కేంద్ర హోం మంత్రిత్వశాఖ ప్రారంభించిన ఆపరేషన్ కగార్ (ఆపరేషన్



బ్లాక్ ఫారెస్ట్)తో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోను, ఏఓబీలతోపాటు ఇతర ప్రాంతాల్లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో భద్రతా దళాలు 400 మందికి పైగా మావోయిస్టులను కాల్చి చంపాయి. ఈ ఆపరేషన్‌లో కేంద్ర సీఆర్‌పీఎఫ్, సైన్యం, కోబ్రా బెటాలియన్‌తోసహా పలు భద్రతా దళాలు పాల్గొన్నారు. ఇందులో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి వారి రహస్య ప్రదేశాలు, ఆయుధాలు, ఇతర ఆయుధాల సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. గత మే 21న జరిగిన ఎన్‌కౌంటర్‌లో నారాయణపూర్ జిల్లాలో సీపీఐ(మావోయిస్ట్) ప్రధాన కార్యదర్శి నంబాల కేశవ్ రావు అలియాస్ బసవరాజు మరణించిన వారిలో వున్నారు. నక్సలైట్ అనే పదం పశ్చిమ బెంగాల్‌లోని నక్సల్బరి గ్రామం పే రు నుంచి ఉద్భవించింది. 1967లో ఆ గ్రామంలో రైతుల తిరుగుబాటు జరిగిం ది. ఈ ఉద్యమాన్నే 'నక్సలిజం' అన్నారు.అదే సంవత్సరం 1967లో, చారుమజుందార్, కానుసన్యాల్, జంగల్ సంతల్ నేతృ త్వంలోని కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) వర్గం సిలిగురి గ్రూప్ అనే పేరుతో, చైనా కమ్యూనిస్ట్ విప్లవం మాదిరిగానే భారతదేశంలోనూ దీర్ఘకాలిక ప్ర జాయుద్ధాన్ని కొనసాగించాలని ఆ మేరకు మజుందార్ చారిత్రక 8 పత్రాలను రాసుకున్నారు. ఇదే నక్సలైట్ ఉద్యమానికి పునా దిగా మారింది.నవంబర్ 1967లో, సుశితల్ రే చౌదరి నేతృత్వంలోని ఒక బృం దం ఆల్ ఇండియా కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ కమ్యూనిస్ట్ రివల్యూషనరీస్‌ను నిర్వహించింది. మావో జెడాంగ్ ఈ ఉద్యమా నికి సైద్ధాంతిక ప్రేరణను అందించాడు. భారతీయ రైతులు, దిగువ తరగతి గిరిజనులతో కలిసి బలవంతంగా ఉన్నత వర్గా ల ప్రభుత్వాన్ని పడగొట్టాలని ఆయన వా దించారు. మజుందార్ రచనలద్వారా వ్యా పించిన ఈ భావజాలం పట్ల చాలామంది పట్టణ ప్రముఖులూ ఆకర్షితులయ్యారు. ఈ రచనలు మావో, కార్ల్ మార్క్స్, వ్లాదిమిర్ లెనిన్ వంటి కమ్యూనిస్ట్ నాయకులు, సిద్ధాంతకర్తల అభిప్రాయాల నుంచి రాయబడ్డాయి. ఉద్యమం ప్రారంభ సంవత్సరాల్లో, ఒక ఉద్యమకారుడి నియామకం ముఖ్య లక్షణాలు నిస్వార్థత, స్వీయ త్యాగం చేసే సామర్థ్యం అని చారు మజుందార్ నమ్మాడు. అటువంటి నిర్దిష్ట వ్యక్తిత్వాన్ని ఉత్పత్తి చేయడానికి, సంస్థ విద్యార్థులు, యువతను అధికంగా నియమించుకుంది.ఈ కొత్త తిరుగుబాటుదారులలో విధేయ త, విప్లవాత్మక వ్యక్తిత్వాన్ని పెంపొందించడంతోపాటు నక్సలైట్లు ఇతర కారణాల వల్ల కూడా యువతను ఎంచుకున్నారు. వీ రు ఎక్కువగా విద్యార్థులు, విద్యావంతులైన యువతను చేర్చడం అవసరం. ఎం దుకంటే వారు మావో జెడాంగ్ కమ్యూనిస్ట్ బోధనలను వ్యాప్తి చేయడంలో పా ల్గొంటారు. వారి స్థావరాన్ని విస్తరించడానికి, ఉద్యమం ఈ విద్యార్థులపై ఆధా రప డింది.కమ్యూనిస్ట్ తత్వాన్ని చదువురాని గ్రామీణ, శ్రామిక వర్గాలకు కూడా వ్యాప్తి చేయడానికి దీనిని ఉద్దేశించారు. రైతులు, శ్రామిక వర్గాలతో తమను తాము ఏకీకృతం చేసుకోగల యువతను నియమిం చుకోవడం అవసరమని, ఈ దిగువ తరగతి వర్గాల మాదిరిగానే జీవించడం, పనిచేయడం ద్వారా ఈ నియామకాలు గ్రామాలకు, పట్టణ కేంద్రాలకు కమ్యూనిస్ట్ బోధనలను తీసుకెళ్లగలవని మజుందార్ విశ్వసించాడు. క్రాంతికారి ఆదివాసీ మహిళా సంఘటన్ అనేది 1986లో పార్టీ లోపల, పార్టీ రక్షించడానికి లక్ష్యంగా పెట్టుకున్న గిరిజన గ్రామాలలో మహిళలపై తీవ్ర అసమానతను అంగీకరించిన ఫలితంగా ఏర్పడిన అనుబంధ స్త్రీవాద సంస్థ. వారు రైతుల హక్కులతోపాటు బలవంతపు వివాహం, ద్విభార్యత్వం, హింస అనే గిరిజన సంప్రదాయానికి వ్యతిరేకంగా ప్రచారం చేశారు.అయితే, 2004లో అధికారంలోకి వచ్చిన వైఎస్ రాజశేఖరరెడ్డి, అప్పటి హోం మం త్రి జానారెడ్డి ద్వారా మావోయిస్టులను శాంతిచర్చలకు ఆహ్వానించగా, అంగీకరించిన కొన్ని గ్రూపులు హైదరాబాద్‌లోనే మంజీరా అతిథి గృహంలో బసచేసి ప్రభుత్వంతో సుమారు మూడుఊ నాలుగు రోజులు చర్చలు జరిపారు. అదే మావోయిస్టులు చేసిన చారిత్రిక తప్పిదమని అంటారు కొందరు పరిశీలకులు. ఆ సమయం లో వారిని కలిసేందుకు వచ్చిన బంధువులు, సానుభూతిపరుల వివరాలను ప్రభు త్వం సేకరించి అణచి వేసిందని అంటారు. కొం తకాలంగా, నక్సల్స్ సాంకేతిక పరిజ్ఞానం పెంచుకుని తమ సొంత ఆయుధ తయారీ కర్మాగారాలను నెలకొల్పి ఆయుధాలు తయారు చేయడం ప్రారంభించారన్న సమాచారమూ ప్రభుత్వం వద్ద వుంది. ఏది ఏమైనా 2026 మార్చి ఆఖరినాటికి దేశంలో మావోయిస్ట్ ఉనికే ఉండకుండా చేసి, నక్సల్ రహిత భారత్‌గా మార్పు చేసేందుకు తమ సంపూర్ణ సామర్థ్యం కలిగిన భద్రతాదళాలు ఆఖరికి వర్షాకాలంలోకూడా సెర్చ్ ఆపరేషన్ నిలపకుండా తుడిచి పెట్టేస్తాయని కేంద్ర హోం శాఖామంత్రి అమిత్ షా పదేపదే ప్రకటించటం గమనార్హం. కేంద్ర ఉక్కు పాదం నుంచి ఇక, వారు తప్పించు కోలేరన్నది తేటతెల్లమవుతోంది.

..: దశ, స్టేట్ బ్యూరో